# కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం

అంతర్గాం, అక్టోబర్ 27: తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న రైతు బంధు పథకాన్ని నిలిపివేయాలంటూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ అంతర్గాం మండలంలో బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. లింగాపూర్‌లో బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఇక్కడ లింగాపూర్ మాజీ సర్పంచ్ అర్శనపల్లి మల్లేశ్వరి శ్రీనివాస్, ఎంపీటీసీ ఇరికిల్ల పద్మ శంకరయ్య, నాయకులు కందుల సత్తయ్య, అర్శనపల్లి రాజు, కందుల మల్లేశ్, జాపతి శ్రీనివాస్, కందుల భీమయ్య, గోపతి నారాయణ, ఇజ్జగిరి కనకయ్య, ఇండ్ల నరేశ్, గుర్రం రాయలింగు, ఇరికిల్ల రాయలింగు, అర్శనపల్లి సంతోష్, శ్రీకాంత్ రైతులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో కాంగ్రెస్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఇక్కడ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్‌లు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతి, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.


పాలకుర్తి : బసంత్‌నగర్ బస్టాండ్ వద్ద రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మతో బీఆర్ఎస్ నాయకులు

**రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం**

పాలకుర్తి, అక్టోబర్ 27: బీఆర్ఎస్ పాలకుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో బసంత్‌నగర్ బస్టాండ్ వద్ద రాజీవ్‌రహదారిపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్న రైతుబంధు పథకాన్ని నిలిపి వేయాలని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంపై మండిపడ్డారు. రైతులకు నష్టం కలిగిం చేలా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికల్లో బొందపెట్టాలని, రైతు బాంధవుడు కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలంటూ నినదించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎర్రంస్వామి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇంజపూరి నవీన్‌కుమార్, సర్పంచ్‌లు దుర్గం జగన్, కట్టెకోలవేణుగోపాల్‌రావు, కోలలత, పున్నం సాగర్, కొప్పురాజేశం, చింతకిందిసత్యనారాయణ, ఎంపిటీసీ దుర్గంకుమార్, ఏఎంసీ చైర్మన్ అల్లం రాజయ్య, కో ఆప్షన్ సభ్యుడు సర్వర్‌పాషా, ఉపసర్పంచ్ మాదాసుసతీశ్, నాయకులు ముల్కల కొమురయ్య, మదన్‌మోహన్ రావు, గుండా దేవేందర్, ఆశాలు, మాదాసు అరవింద్, ముత్యంసంతోష్‌గౌడ్, గద్వాలనరేష్, బడుగుమహేందర్, అక్బర్ పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుపై అవగాహన

పాలకుర్తి, అక్టోబర్27: మండలంలోని ఈసాలతక్కళ్లపల్లిలో ఆయిల్‌పామ్ పంటల సాగుపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. అయిల్‌పామ్‌సాగు రైతులకు లాభదాయకంగా ఉంటుందని, ఆర్థికంగా రైతులు అభివృద్ధి సాధించవచ్చని డీఏవో ఆదిరెడ్డి పేర్కొన్నారు. ఆయిల్ పామ్ సాగుకు మొక్కలను నీటివసతికోసం డ్రిప్‌ను రైతులకు సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తున్నదని వివరించారు. చిన్న కల్వలలోని రెబ్బల్‌దేవ్‌పల్లి నర్సరీలో అయిల్‌పామ్ మొక్కలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసక్తిగల రైతులు తీసుకోవాలని కోరారు. తిరుమల ఆయిల్‌కేమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో కేశవ్‌కళ్యాణ్, ఏవో కే ప్రకాశ్, ఉద్యానవన అధికారి శ్రీకాంత్, ఎండీ సిద్ధాంత్, ఏఈవోలు ఎం యోజన, జే సుష్మ, ఫీల్డ్ ఆఫీసర్ ప్రశాంత్, ఈసాలతక్కళ్లపల్లి, రామారావుపల్లి, కొత్తపల్లి గ్రామాల రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఏవో దోమ ఆదిరెడ్డి

# ఓసీపీ-5లో 54వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు

గోదావరిఖని, అక్టోబర్ 27: సింగరేణి ఆర్జీ-1 జీడీకే-5 ఓసీపీలో సింగరేణి స్థాయి 54వ రక్షణ పక్షోత్సవాలు నిర్వహించారు. కార్పొరేట్ జీఎం బీహెచ్ వెంకటేశ్వరరావు, ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్, జీఎం సేఫ్టీ కే గురువయ్య హాజరై రక్షణ జెండాను ఎగురవేశారు. ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరూ రక్షణలో ముందుకు సాగుతూ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తేనే సంస్థకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలిపారు. చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందన్నారు. రక్షణలో ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం రక్షణ కమిటీ సభ్యు లు ఓసీపీ-5 క్వారీ పని స్థలాల వద్దకు వెళ్లి రక్షణ చర్యలను పరిశీలించారు. కార్యక్రమంలో ఇంజినీర్ రామ్మూర్తి, సేఫ్టీ అధికారి సత్యనారాయణ, పీవో చంద్రశేఖర్, మేనేజర్ రాందాస్, అనిల్ గబాలె, రక్షణ కమిటీ సభ్యులు రమేశ్, రామ్మోహన్, చంద్రశేఖర్, భాస్కరరావు, రాజ్‌కుమార్, కొమురయ్య, రవీందర్ తదితరులున్నారు.

## పోలీసుల తనిఖీలు


కారును తనిఖీ చేస్తున్న పోలీసులు

ధర్మారం, అక్టోబర్ 27: ఎస్సై తనుగుల సత్యనారాయణ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో సివిల్ పోలీసులు, సీఆర్పీఎఫ్ మహిళా కమాండోలు తనిఖీలు చేశారు. కార్లతో పాటు ఆర్టీసీ బస్సుల్లోనూ క్షుణ్ణంగా తనిఖీలు చేశారు.

## స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

ఓదెల, అక్టోబర్ 27: ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని పొత్కపల్లి ఎస్ఐ శ్రీధర్ కోరారు. శుక్రవారం రాత్రి కొలనూర్ జీపీ కార్యాలయం వద్ద ప్రజలు, యువతతో సమావేశం నిర్వహించారు. ఇందులో ఓటు హక్కు వినియోగం, సైబర్ క్రైంకు గురి కాకుండా ఉండేందుకు జాగ్రత్తలు, వాహనాలు నడిపే విధానం, ఆన్‌లైన్ గేమ్స్ మోసాలపై అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల వేళ అనవసర గొడవలుకు పోయి జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతను కోరారు.

## ఆర్జీ-1లో రిఫ్రెషర్ శిక్షణ శిబిరం

గోదావరిఖని, అక్టోబర్ 27: సింగరేణి ఆర్జీ-1 సీఈఆర్ క్లబ్‌లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో రిఫ్రెషర్ శిక్షణా శిబిరం నిర్వహించారు. ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ హాజరై స్కౌట్ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ మూడు రోజు లపాటు సింగరేణి వ్యాప్తంగా వచ్చిన స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు 10 సంవత్సరాలు నిండిన విద్యార్థి దశలో ఉన్న పిల్లలకు క్రమశిక్షణ, దేశం పట్ల అంకిత భావన, నిస్వార్థ సేవ, వివిధ అంశాలలో శిక్షణ ఇచ్చే వారికి ప్రత్యేక రిఫ్రెషర్ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏజీఎం లక్ష్మీనారాయణ, సీనియర్ పీవో సారంగపాణి, నిరంజన్, భాస్కర్, వెంకటేశ్, దేవేందర్, బుచ్చయ్య తదితరులున్నారు.

## యూనిట్ వన్ సింక్రోనైజ్ సంబురాలు

జ్యోతినగర్, అక్టోబర్ 27: 2600 మెగావాట్ల రామగుండం ఎన్టీపీసీలోని 200 మెగావాట్ల యూనిట్ 1 సింక్రొనైజ్ దినోత్సవాన్ని పురస్కరించుకోని శుక్రవారం అధికారులు సంబురాలు నిర్వహించుకున్నారు. ప్లాంటు ప్రారంభంలో స్టేజీ-1 కింద ఏర్పాటు చేసిన 200మెగావాట్ల మూడు యూనిట్లలో యూనిట్ 1కు 1983, అక్టోబర్ 27న పూర్తి లోడ్ వేయగా పూర్తిస్థాయి ఉత్పత్తి జరిగింది. యూనిట్ సింక్రొనైజ్ విజయోత్సవం జరిగి 40 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్లాంటులోని యూనిట్ 1లో ఎన్టీపీసీ సీజీఎం కేధార్ రంజన్‌పాండు కేక్‌కట్ చేశారు. అధికారులు స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఇక్కడ ఎన్టీపీసీ ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ జీఎం ఏకే దేశాయి. ఎజీఎం హెచ్ఆర్ బిజోయ్‌కుమార్ సిక్దర్, ఎన్‌బీసీ మెంబర్ బాబర్ సలీంపాష, అధికారుల సంఘం అధికారుల సంఘం నాయకులు సోమ్లు భూక్యా, తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న మూల విజయారెడ్డి

# బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలి

గోదావరిఖని, అక్టోబర్ 27: రామగుండంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని పార్టీ రాష్ట్ర నాయకురాలు మూల విజయారెడ్డి, రామగుండం డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు కోరారు. స్థానిక తిలక్‌నగర్‌లోని విశ్వం కమ్యూనిటీ హాల్ తిలక్‌నగర్ పట్టణ కమిటీ పరిధి 5 డివిజన్ల బీఆర్ఎస్ మహిళా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం చేసి, ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి చందర్‌ను భారీ మెజార్టీతో గెలిచేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తిలక్‌నగర్ పట్టణ కమిటీ అధ్యక్షుడు చెల్కలపల్లి శ్రీనివాస్, వంగ శ్రీనివాస్, కార్పొరేటర్లు కొమ్ము వేణు, పెంట రాజేశ్, భాస్కర్, నాయకులు మాదాసు రామ్మూర్తి, శ్రీనివాస్, చంద్రమౌళి పాల్గొన్నారు.

# వ్యయ వివరాలను పక్కాగా నమోదు చేయాలి

- **కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్ ఖాన్**

పెద్దపల్లి, అక్టోబర్27: ఎన్నికల వ్యయ వివరాలను పక్కాగా నమోదు చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్‌ఖాన్ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లా ఎన్నికల వ్యయ నోడల్ అధికారిసీ శ్రీమాలతో కలిసి కలెక్టర్ ఎన్నికల వ్యయ వివరాల నమోదు, కోడ్ ఉల్లంఘనపై తీసుకోవాల్సిన చర్యలు, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్, వీడియో సర్వేలెన్సు, వీడియో వ్యూయింగ్, అకౌంటింగ్ టీమ్, అసిస్టెంట్ ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ల (ఏఈవో ) తో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు, అక్రమ నగదు బంగారం ఇతర ముఖ్యమైన ఆభరణాలు, ఉచితాల పంపిణీని అరికట్టేందుకు ఈ బృందాలు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

వానకాలం పంట దిగుబడి వచ్చే సమయం వస్తున్నందున రైతులు పంట డబ్బులు తీసుకునే అవకాశం ఉందని వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శుల ద్వారా రైతులు రసీదు దగ్గర ఉంచుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు, మాస్టర్ ట్రైనర్ రాంమోహన్, కలెక్టరేట్ సీ సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాశ్ పాల్గొన్నారు.

# ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం

- **ఖని టూటౌన్ సీఐ అఫ్జలొద్దీన్**

యైటింక్లయిన్ కాలనీ, అక్టోబర్ 27 : పోలీసుల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని ఖని టూటౌన్ రెండో సీఐ అఫ్జలొద్దీన్ అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా రామగుండం సీపీ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు కాలనీలోని షిర్కే బస్టాండ్ చౌరస్తాలో ప్రజలకు పోలీసు కళాకారుల సభ్యులు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ పాటలు పాడారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. ప్రజల భద్రతే ముఖ్య లక్ష్యంగా పోలీస్‌శాఖ పని చేస్తున్నదని తెలిపారు. నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజల కోసమే పోలీసులు ఉన్నారనే విషయాన్ని మరవద్దన్నారు. పోలీసులు మల్లేశ్, రాజయ్య, కళాబృంద సభ్యులు నాతరి శ్రీనివాస్, ఇనుములు సమ్మయ్య, దాసరి సదానందం, దంతెనపల్లి సంపత్, రవీందర్, డీ.సత్యనారాయణ, అమర్‌నాథ్, కట్ల భద్రయ్య పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న కళాబృందం సభ్యులు

# స్నేహితుడి జ్ఞాపకార్థం నిస్సహాయ పిల్లలకు సాయం

కోల్‌సిటీ, అక్టోబర్ 27: తమ స్నేహితుడి జ్ఞాపకార్థం మిత్రులంతా నిస్సహాయ పిల్లలకు చేయూతనందించారు. గోదావరిఖని మార్కండేయ కాలనీలో కరీంనగర్ ఆశాజ్యోతి సంస్థలోని 20 మంది పిల్లలకు శుక్రవారం పూర్వ ఇంజినీరింగ్ విద్యార్థులు దాదాపు రూ.10వేల విలువైన పౌష్టికాహారం, ఆహార పొట్లాలు అందజేశారు. ఎన్టీపీసీలోని సింధూర ఇంజినీరింగ్ కళాశాలలో 2013-2016వ బ్యాచ్‌కు చెందిన ఇంజినీరింగ్ విద్యార్థి గుడిపాటి రిత్విక్ రెడ్డి గత నెల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతని జ్ఞాపకార్థం స్నేహితులు ఆశ్రమంలోని చిన్నారులకు సాయం అందజేశారు. సంస్థ అధ్యక్షురాలు టీ మమత, పూర్వ విద్యార్థులు రాజ్‌కుమార్, జీవన్, సాగర్, ఆశాజ్యోతి సంస్థ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ మిట్టపల్లి లిటిల్, జ్యోతి, తిరుమల, లావణ్య ఉన్నారు.